

నోట్స్

# యూనిట్ - 9: సమాజ సమీకరణ (ఆచరణాత్మక ఆధారంగా)

## నిర్మాణం

9.0 పరిచయము

9.1 అభ్యసనా లక్ష్యాలు

9.2 సమాజ సమీకరణ

9.2.1 అర్థం మరియు ఆవశ్యకత

9.2.2 ఎందుకు సమాజ సమీకరణకు ప్రాముఖ్యత ఉంది

9.2.3 సమాజ సమీకరణ : పాల్గొన్న (పనులు) కృత్యాలు

9.2.4 సమాజ సమన్వయకర్త : పాత్ర మరియు నైపుణ్యాలు

9.3 కేస్ స్టడీస్ : కమ్యూనిటీ సమీకరణకు సంబంధించిన ప్రాథమిక విద్యా కార్యక్రమాలు

9.3.1 SSA లో భాగంగా కమ్యూనిటీ భాగస్వామ్యం మరియు సమీకరణ

9.3.2 సమాజ సమీకరణ - ప్రాంథం యొక్క ముఖ్యమైన వ్యూహం

9.4 ఉపాధ్యాయుడు మరియు సమాజ సమీకరణ

9.5 సారాంశం

9.6 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

9.7 సంప్రదింపు గ్రంథాలు

9.8 అభ్యసన కృత్యాలు

## 9.0 పరిచయము

"ఏదైతే ప్రేమతో పొంది సొంతమనుకుంటామో అది అరుదుగా ఉంటుంది. అందరూ అది పొందినప్పుడు లేదా కోల్పోయినప్పుడు అది ఎంతో విలువైనది అవుతుంది. - స్మృతి

ముందు చదివిన యూనిట్ల యొక్క బ్లాక్ మరియు 2లో మీరు సమాజము మరియు పాఠశాలతో దాని యొక్క సంబంధాలు అదేవిధంగా సమాజంతో పాఠశాలలు ఏవిధంగా సమన్వయం కలిగి ఉన్నాయి అనే ముఖ్యమైన భావనలను గూర్చి నేర్చుకోవడం జరిగింది. అదేవిధంగా పాఠశాల వ్యవస్థ ద్వారా విద్యలో సమాజ భాగస్వామ్యానికి పాలసి నిబంధనలు ఏవిధంగా ప్రాముఖ్యతను ఇస్తున్నాయో నేర్చుకున్నాము. పాఠశాల వ్యవస్థ కొరకు సమాజాన్ని రిసోర్స్‌గా గుర్తించాలి. ప్రస్తుత యూనిట్ సమాజ భాగస్వామ్యము మరియు యాజమాన్యత్వానికి సంబంధించిన ముఖ్యాంశాలకు ప్రాధాన్యతనిస్తుంది

నోట్స్

మరియు సమాజ సమీకరణ కొరకు వివిధ వ్యూహాలను ప్రతిపాదిస్తుంది. ప్రస్తుత యూనిట్ ఆచరణాత్మక ఆధారిత యూనిట్. ఈ యూనిట్ ప్రస్తుతం మరియు ఇంతకుముందు పాఠశాల వ్యవస్థకు అనుసంధానమై ఉన్నా వివిధ కమ్యూనిటీల ప్రాధాన్యత గురించి మరియు వాటికి సంబంధించిన వివిధ ఉదాహరణలు / వ్యక్తి అధ్యయన పద్ధతులు పాఠశాల వ్యవస్థలో సమాజాన్ని ఒక శక్తిమంతమైన వనరుగా తీసుకోనివస్తుంది మరియు సమీకరణకు కావాల్సిన కొలతలను (అంశాలను) సూచిస్తుంది.

అలా ముఖ్యంగా ఈ యూనిట్ "మీ గురించి" – "ఉపాధ్యాయుని పాత్ర ఒక సంధానకర్తగా సమాజ సమీకరణ కోసం మరియు పాఠశాలలో మంచి ఫలితాలను సాధించడానికి అవసరమైన ముఖ్యమైన అంశాలను గురించి తెలియచేస్తుంది". ప్రాథమిక లక్ష్యం – విద్యార్థులు నేర్చుకోవడం.

ఈ యూనిట్ ఆచరణాత్మక పరిశోధన ఆధారిత ప్రాజెక్టు పనితో అనుసంధానం చేయదమైనది కావున మీరు దీనిని పాఠశాల పరిస్థితులలో తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది.

## 9.1 అభ్యసనా లక్ష్యాలు

ఈ యూనిట్ చదివిన తర్వాత మీరు

- పాఠశాల వ్యవస్థలో సమాజ యాజమాన్య మరియు భాగస్వామ్యానికి సంబంధించిన భావన మరియు ప్రాముఖ్యతను అవగాహన చేసుకుంటారు.
- పాఠశాల వ్యవస్థలో సమాజంలోని వివిధ వర్గాల శక్తిమంతమైన పాత్ర ఏవిధంగా ఉంటుందో గుర్తిస్తారు.
- సమాజ సమీకరణకు కొన్ని ఉదాహరణలు ఇస్తూ, మరియు సమీకరించిన సామాజిక వనరులను పాఠశాల వ్యవస్థ కోసం ఉపయోగించగలరు.
- మీ పాఠశాల పరిస్థితులనుద్దేశించి కొన్ని సమీకరణ కార్యక్రమాలను సూచించగలరు.
- సమాజంలో పాఠశాలకు సంబంధించిన వనరుల సమీకరణకు ఒక ఉపాధ్యాయునిగా మీ పాత్రను గుర్తించగలరు.
- సమాజ సమన్వయ కర్తగా / సౌలభ్యకర్తగా ఉపాధ్యాయుని యొక్క నైపుణ్యాలు, సుగుణాలను నమోదు చేయగలరు.

## 9.2 సమాజ సమీకరణ

### 9.2.1 అర్థం మరియు ప్రాముఖ్యత



ఈ క్రింద ఇవ్వబడిన దృష్టాంతంలో వివరించబడిన రెండు పాఠశాలలకు సంబంధించిన కథల యొక్క భావనను మరియు సమాజ సమీకరణ మరియు యాజమాన్యం యొక్క ప్రాముఖ్యతను గురించి అవగాహన చేసుకుందాం.

నోట్స్

## దృష్టాంతం 1 : "రెండు పాఠశాలల కథ"

నేను ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిని. ఈరోజు పాఠశాల డైరెక్టరేట్ కార్యాలయం వారు ఎక్కడైతే ఉద్యోగం చేయడానికి అనుమతి ఇచ్చారో (అక్కడ) ఆ పాఠశాలలో విధుల్లోకి చేరాలి. నేను ఈ ప్రాంతానికి కొత్త కాబట్టి అక్కడ ఉన్న కొంతమందిని ఆ పాఠశాలకు ఏవిధంగా చేరుకోవాలి అని అడిగే ప్రయత్నం చేశాను.

**కేస్ 1 :** అక్కడ ఎవరైతే కూర్చున్నారో వారిని ప్రాథమిక పాఠశాల గురించి అడిగాను. వారు నావైపు ఏమి తెలియనట్టుగా చూశారు. చివరికి చాలా కష్టపడి నేను దేనికోసమైతే వెతుకుతున్నానో ఆ ప్రాథమిక పాఠశాలను చేరుకున్నాను.

**కేస్ 2 :** అక్కడ ఎవరైతే కూర్చున్నారో వారిని ప్రాథమిక పాఠశాల గురించి అడిగాను. అక్కడున్న ఒక వ్యక్తి మరో వ్యక్తిని పిలిచి "ఆ పాఠశాల ఎక్కడ ఉందో నీకు తెలుసా, ఎక్కడైతే మీ ఇంటిప్రక్కన వాళ్ళ అమ్మాయి నమోదు అయ్యిందో అది?" వేరే వ్యక్తి సమాధానమిస్తూ" అవును నేను మిమ్మల్ని అక్కడికి తీసుకువెళ్తాను. నిన్న ఆమె తండ్రి పాఠశాలకు తీసుకెళ్ళలేకపోతే నేను ఆపిల్లను పాఠశాలకు తీసుకువెళ్ళి వదిలేసాను. ఆవ్యక్తి పాఠశాలను చేరుకొనేందుకు దిశ నిర్దేశమును ఏవిధంగా సూచించాడో అదేవిధంగా నేను పాఠశాలకు చేరుకున్నాను. నేను సరియైన దిశలోనే వెళ్తున్నానా లేదా ఆయా ప్రాంతాల్లో సమాచారం అడుగుతూ వెళ్ళాను. పాఠశాలకు దగ్గర్లో ఇండ్లలో నివసించే ప్రజలను పాఠశాల యొక్క ప్రాంతం గురించి అడిగినప్పుడు "ఒహో మా పాఠశాల, ఎక్కడైతే మా పిల్లలు చదువుతున్నారో అది ఈ రహదారి క్రిందకు వెళితే ఉంటుంది". నేను వారికి కృతజ్ఞతలు చెప్పి నా గమ్యానికి చేరుకున్నాను.

పై దృష్టాంతంలో క్రింది అంశాలను గమనించండి.

### (కేస్) ఉదాహరణ 1 :

ప్రజలకు పాఠశాలకు సంబంధించిన కనీస జ్ఞానము లేదు లేదా వారికి పాఠశాల గురించి తెలుసుకోవలసిన అవసరం లేదు అనుకున్నారో? అదేవిధంగా ఉపాధ్యాయుడికి మార్గదర్శనము చేశారు.

ఏ ఒక్క వ్యక్తి కూడా ఇంకోవ్యక్తిని ఆ ఉపాధ్యాయుడికి సహాయం చేయమని అడగలేదు లేదా ప్రజలు మాకు సంబంధం లేదు అనుకున్నారో లేదా ఈ విషయానికి సంబంధించి ఒకరికొకరు సంప్రదించుకోకపోవడమో కావచ్చు.

### (కేస్) ఉదాహరణ 2 :

ప్రజలు పాఠశాలను "వాళ్ళ పాఠశాల"గా పిలిచారు. అదేవిధంగా వారి సొంత పిల్లలు ఎక్కడైతే చదువుతున్నారో ఆ పాఠశాలయే అని గుర్తించారు.

నోట్స్

ప్రజలు ఒకరికొకరు పాఠశాల చిరునామా సమాచారాన్ని చేరవేసుకున్నారు (ఈ ఉదాహరణలో వారు ఉపాధ్యాయునికి దిశలను సూచించారు). అక్కడ వారిలో సహాయం మరియు సహకారం అగుపడినాయి. ఇంటిప్రక్కన వాళ్ళు అమ్మాయిని పాఠశాలలో అవసరమైన సమయంలో వదిలి వెళ్ళడం అనేది వారి యొక్క గొప్పదనం.

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాన్ని మీరు చదివిన వాటి ఆధారంగా వ్రాయండి.

1. మీరు ఏ దృశ్యంలో ప్రజలు ఒకరితో ఒకరు సహకరించుకుంటూ ఒక సంఘాన్ని చిత్రీకరిస్తారని అనుకుంటున్నారు?

2. సహజ వనరుల నిర్వహణ తమ సొంత బాధ్యత అని భావించే ప్రజలు కలిసి వచ్చిన సంఘంను మీరు ఏ దృష్టాంతంలో భావిస్తారు?

ప్రజలు కమ్యూనిటీలో ముఖ్యమైన వనరు అని గమనించండి. సమాజంలోని ప్రజలలో సహకారం స్వయం-సంతృప్తి మరియు స్వీయ-విశ్వాసాన్ని అభివృద్ధి చేయడం చాలా ముఖ్యం. అందుబాటులో ఉన్న వనరులను గుర్తించి ఉపయోగించుకోవటానికి కమ్యూనిటీకి ఒక ముఖ్యమైన పాత్ర ఉంది. దాని ప్రకారం ప్రణాళిక చేయాలి. ఎక్కడైతే స్వయం-ప్రభుత్వ నిర్మాణ శైలి ఉంటుందో అక్కడ ముఖ్యమైన నిర్ణయాలను ఆప్రాంత స్థాయిలోనే ప్రజల చేత తీసుకుంటారు. ఇది సమాజ అభివృద్ధికి ముఖ్య అనువైన పద్ధతి. ఎక్కడైతే ప్రజలు ప్రణాళికలు చేసి, అమలు పరుస్తారో దానినే "సమాజ సమీకరణ" అంటారు. వారు వారి సమాజం మరియు వారి జీవితాలను పరిరక్షించే బాధ్యత తీసుకోవచ్చు.

అందువలన సమాజ సమీకరణ అనేది సామర్థ్య నిర్మాణ ప్రక్రియ, దీనిద్వారా కమ్యూనిటీలోని వ్యక్తులు, గ్రూపులు లేదా సంస్థలు వారి అభివృద్ధి కోసం ప్రణాళికలు రచించి వారే స్వయంగా భాగస్వాములుగా చేరి ఆయా కార్యక్రమాలను మదింపు చేస్తారు. దీన్ని వారు సొంత అభిప్రాయాలతో గానీ లేదా వేరే వ్యక్తుల ద్వారా ప్రభావితం కావడంవల్లగాని చేస్తారు.

## 9.2.2 ఎందుకు సమాజ సమీకరణ ప్రధానమైనది?

ఏ కార్యక్రమమైనా విజయం సాధించాలంటే సమాజ సమీకరణ అనేది చాలా ముఖ్యమైనది. అది ఈ విధంగా సహాయం చేస్తుంది.

- అదనపు (మధ్యవర్తిత) కార్యక్రమాల ప్రాధాన్యతను సృష్టించడం.
- అదనపు కార్యక్రమాల ప్రభావం మరియు సామర్థ్యాన్ని పెంచడం.
- అదనపు వనరులను అందించడం.
- ఎక్కువ సున్నితాంశాలపై దృష్టిపెట్టడం.
- విద్యను ప్రభావితం చేసే అంశాలకు సంబంధించిన వాటిపై ప్రసంగించడం; అదేవిధంగా లింగ అసమానతలు, వివిధ విషయాలపై అవగాహనలేని వాటిపై చర్చించడం.
- సుస్థిర సామాజిక బాధ్యతను పెంపొందించడం.

## 9.2.3 సమాజ సమీకరణ : సంభవించిన కృత్యాలు

ఇప్పుడు సమాజ సమీకరణ భావనలు, అర్థం మరియు ప్రాముఖ్యతను కొంత అర్థం చేసుకున్నారు. ఇప్పుడు సమాజ సమీకరణం ప్రక్రియలోని కృత్యాలను అవగాహన చేసుకుందాం. అదేవిధంగా క్రింద ఇవ్వబడిన (దృశ్యం) దృష్టాంతం ద్వారా కూడా అవగాహన చేసుకుందాం.

**దృష్టాంతం 2 :** "ఒక సంబంధిత ఉపాధ్యాయుడు"



5వ తరగతిలో, ఒక ఉపాధ్యాయుడు తరగతిలో అందరికి గణిత పరీక్ష పెట్టాడు. ఫలితాల ప్రకారం తరగతిలో సగంమంది కనీసం ఉత్తీర్ణత కాలేదు. ఉత్తీర్ణులైన మిగతా ఎక్కువమంది విద్యార్థులు కూడా కనీస మార్కులే సాధించారు. ఉపాధ్యాయురాలు బాధకు గురైయ్యారు. పిల్లలు ఎంతవరకు నేర్చుకున్నారో తెలుసుకోవాలని ఆమె నిర్ణయించుకున్నారు. ఆమె పిల్లల యొక్క ప్రదర్శనను వారితో చర్చించాలని కోరుకుంది. ముఖ్యంగా ఎవరికైతే తక్కువ మార్కులు వచ్చాయో (ఈ విషయంలో తరగతి మొత్తం కూడా), వ్యక్తిగతంగా కానీ ఇది చాలా సమయం తీసుకుంటుంది. ఇది వారం పాఠ్య ప్రణాళిక ఇచ్చినా వీలుకాదు. కావున ఉపాధ్యాయురాలు ఈవిధంగా ప్రకటించింది "మీరు ప్రతిఒక్కరు పరీక్ష ఏవిధంగా వ్రాసారో ఆలోచించండి? మంచిగా, సగటుగా, దీనంగా, చాలా దీనంగా. మీ ప్రదర్శనకు మీరు పైన ఇచ్చిన మాపని ప్రకారం నిర్ధారణ చేసి మీ ప్రదర్శనకు గల కారణాలను ఇవ్వండి. ఈపని ద్వారా వ్రాయడం అవసరమైనా ఇది అదనపు పని అయినప్పటికీ, ఉపాధ్యాయురాలు ఏదో విధంగా చేయగలిగారు. పిల్లలు కొన్ని కారణాలు ఇవ్వడం జరిగింది అవి "బంధువుల వివాహము", "అనారోగ్యము", "విషయాన్ని గ్రహించడంలో కష్టము", "తరగతిలో గైర్హాజరు కావడం" మరియు వారి ప్రదర్శనకు వివిధ కారణాలు కలవు. ఎవరైతే సరియైన కారణం వ్రాయలేదో లేదా అసలు ఏకారణం వ్రాయలేదో వారిని ఉపాధ్యాయురాలు చిన్న సమూహాలుగా చేసి మరియు వ్యక్తిగతంగా పై పరిస్థితిలో ఉన్నవారిని ఒక సమస్యగా తీసుకున్నారు. ఆమె తరగతిలో పిల్లల విషయమై చర్చించింది. పిల్లలు సాధారణంగా వారి తోటివారికి సంబంధించిన సమాచారం గురించి చాలా నమ్మకమైన వనరులు, కొన్ని విషయాలలో పిల్లల గురించి తెలుసుకోవడానికి మిగతా ఉపాధ్యాయులతో చర్చించింది.



ఉపాధ్యాయురాలు వివిధ సందర్భాలలో ఏదైనా అవకాశం వచ్చినపుడు తల్లిదండ్రుల దగ్గరకు ఈ విషయాన్ని ప్రస్తావనకు తీసుకువచ్చేది. తరగతి గదిలో ఆమె చదివే వారిని రెండు రకాలుగా విభజించింది / రూపొందించింది. వారి యొక్క ప్రదర్శన చేత ఉత్తమ ప్రదర్శన సమూహం, అధమ ప్రదర్శన పిల్లలుగా తరగతిలోని తోటివారిని నిర్ధారించింది. చాలామంది పిల్లలు తమ తల్లిదండ్రులు, ఇంటిప్రక్కన వారు కొంతమంది

నోట్స్



నిరక్షరాస్యత కల్గిన వారు లేదా తక్కువస్థాయి అక్షరాస్యత కలిగినవారే, కావున ఉపాధ్యాయురాలు కొంతమంది పెద్ద తరగతి పిల్లల ఇంటికి దగ్గరలో ఉన్నటువంటి అధమ ప్రదర్శన గల పిల్లలకు సాయం చేయడానికి పై తరగతి పిల్లలను గుర్తించింది. తర్వాత మరో పరీక్ష రోజు రానే వచ్చింది! తరగతిలోని తర్వాత పరీక్షలో పిల్లల ప్రదర్శన ఏవిధంగా ఉంటుందని మీరు ఆలోచిస్తున్నారు? అయితే అక్కడ కొంతమంది పిల్లలలో ప్రదర్శన మెరుగుపడడానికి కొంత అవకాశం ఉంది. ఉపాధ్యాయురాలి దీర్ఘకాల కృషితో, ప్రణాళికా వ్యూహంలతో పిల్లలకు మంచి ప్రదర్శన ఇవ్వడానికే అవకాశాలు ఎక్కువ ఉంటాయి.



ఉపాధ్యాయురాలు అన్ని తరగతులకు ఈ విధంగా చేయులేదు. ఆమె తన వ్యూహాలను మిగతా సహోపాధ్యాయులతో చర్చించింది. కొంతమంది ఎవరైతే ఆమెను ప్రోత్సహించారో వారు అదే వ్యూహాన్ని తమ విషయాలలో ఉపయోగించారు. తర్వాత పాఠశాల సిబ్బంది / ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్‌తో జరిగిన సమావేశంలో ఈ విషయాన్ని ప్రిన్సిపాల్‌తో చర్చించి పాఠశాలలో “ఉత్తమ విద్యార్థులు”, పై చదువు కోసం సహకారం చేసే విద్యార్థులు / పై చదువులు చదువుతున్న సమూహం”, “ఎక్కువగా సహకరించే మరియు వివిధ విషయాలను స్వీకరించే తల్లిదండ్రులు” ఇలా ప్రతివారము, సమావేశంలో విద్యార్థులను, వ్యక్తులను / సమూహాలను చప్పట్లతో అభినందిస్తారు. ఈ విధంగా దీనిని ప్రతి తరగతిలో చేసారు.

పైన చెప్పిన దృష్టాంతంలో ఏదో ఒక విధమైన సమీకరణ జరగడం మనం చూశాము మరియు సగటున పరీక్షలలో ప్రదర్శన మెరుగుపడి లక్ష్యాన్ని సాధించడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇపుడు సమాజ సమీకరణాలలో పాల్గొన్న కీలక పనులను చూద్దాం మరియు పైన పేర్కొన్న దృష్టాంతంలో ఆయా విషయాలను అవగాహన చేసుకొండి.

| **సమాజ సమీకరణంలో అంతర్లీనమైన ముఖ్యమైన కృత్యాలు** | **పైన పేర్కొన్న దృశ్యంలో గురువు తీసుకున్న చర్యలు** |
|---|---|
| మీ యొక్క సమాజాన్ని మరియు దానియొక్క | పైన పేర్కొన్న దృశ్యంలో గురువు గుర్తించిన అంశాలు : “గణిత పరీక్షలో విద్యార్థుల అధమస్థాయి ప్రదర్శన” |

నోట్స్

## సమాజ సమీకరణ (ఆచరణాత్మక ఆధారంగా)

| | |
|---|---|
| వివిధ అంశాలను గుర్తించడం | ఉపాధ్యాయుడు వివిధ (సమాజంలోని) వర్గాలను గుర్తించి వారితో సంభాషించి సమీకరించడం జరిగింది.<br>విద్యార్థులు (తరగతిలోని విద్యార్థులు – వివిధస్థాయిలలో ప్రదర్శన ఇచ్చినవారు; పై తరగతి విద్యార్థులు)<br>ఉపాధ్యాయులు – సహోపాధ్యాయులు మరియు పాఠశాలలోని ఎక్కువ అనుభవం గల ఉపాధ్యాయులు<br>తల్లిదండ్రులు<br>అధికారులు :– ప్రధానోపాధ్యాయులు |
| సమాజంలో అందుబాటులో ఉన్న వనరులను గుర్తించడం | పైన పేర్కొన్న దృశ్యంలో ఉపాధ్యాయుడు గుర్తించిన వనరులు ఈ క్రింది విధంగా ఉన్నాయి .<br>**విద్యార్థులు :**<br>• తోటి విద్యార్థులు విషయాన్ని నేర్చుకోవడానికి (నేర్పించడానికి): ఉత్తమ ప్రదర్శన చేసిన పిల్లలను వనరులుగా గుర్తించడం జరిగించడం.<br>• విద్యార్థుల అధమస్థాయి ప్రదర్శనకు గల కారణాలను తెలుసుకోవడానికి కూడా తోటి విద్యార్థులను ఒక వనరుగా చూడవచ్చును.<br>• మిగతా విద్యార్థుల ఇంటికి దగ్గరలో ఉన్న పై తరగతి విద్యార్థులను కూడా ఒక వనరుగా గుర్తించడం జరిగింది. ఎందుకంటే వారు ఇంటివద్ద సహాయంగా ఉంటారు.<br>**ఉపాధ్యాయులు :**<br>• వివిధ అంశాలను చర్చించడానికి, వ్యూహాలను, ప్రణాళికలు చేయడానికి అనుభవం కలిగిన సహోపాధ్యాయులను కూడా ఒక వనరుగా గుర్తించడం జరిగింది.<br>**కమ్యూనిటీ సమీకరణ (ప్రాక్టీస్ బేస్డ్)**<br>బలహీన విద్యార్థుల పనితీరుపై అభిప్రాయాన్ని అందించడానికి వారి విషయాలలో మరియు వారి నేపథ్యంలో విధానాలు ఇతర విషయ ఉపాధ్యాయులు వనరుగా భావించారు. |

నోట్స్

| | |
|---|---|
| | **తల్లిదండ్రులు :**<br>ప్రోయాక్టివ్ స్వీకర్త తల్లిదండ్రులు ఒక వనరుగా భావించారు. మోడల్ ఆదర్శ తల్లిదండ్రులుగా భావించడానికి వీలైనంత వరకు చిత్రించడానికి మొదటితరం అభ్యాసకులు ప్రదర్శిస్తూ పేదలకు మద్దతుగా వ్యవహరించారు.<br>**సూపర్‌వైజర్ / పర్యవేక్షకులు :**<br>ఉన్నతాధికారుల చర్య తీసుకోవడానికి వనరుగా ప్రిన్సిపాల్ గుర్తించబడింది. మంచి కృషిని ప్రోత్సహించడం మరియు అంగీకరించడం అనేది ఇతరులకు ప్రేరణగా పనిచేస్తుంది. |
| కమ్యూనిటీ సభ్యుల మధ్య నిరంతర చర్యలను అభివృద్ధి చేయడం ద్వారా కమ్యూనిటీ సంస్థలను బలోపేతం చేయడం | విద్యార్థులతో చర్యలు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు వివిధ సందర్భాలు  కొనసాగుతున్న సంభాషణకు అందేలా ఉన్నాయి. అధ్యయన కేంద్రాల ఏర్పాటు, సీనియర్లకు సంబంధించిన కేటాయింపు ప్రాంతం ఇతర అంశాల్లో వ్యూహాల యొక్క ఉపయోగం అటువంటి నిర్మాణాలు  ప్రోత్సహించబడిన ఒక మోడల్ యొక్క సృష్టి. |
| వ్యక్తుల యొక్క స్వీయ అవసరాలు మరియు కమ్యూనిటీ అవసరాలను తీర్చుకోగల వాతావరణాన్ని సృష్టించాలి అప్పుడువారు సాధికారత సాధించగలరు. | పనితీరును గుర్తించి బలపరిచే పర్యావరణాన్ని సృష్టించేందుకు ఉపాధ్యాయుల వ్యూహాన్ని ఆమె విద్యార్థులకు తెలియజేయమని చెప్పారు. వారి ప్రదర్శనకు అదేకారణం కావాలని ఉంటుంది. ఇతర ఉపాధ్యాయులతో చర్చలు జరపటం ద్వారా తక్కువ స్థాయి విద్యార్థుల అభ్యసన స్థాయిలలో సాధికారత సాధించడానికి సమస్యను పరిష్కరించడానికి చొరవ చూపవచ్చు. |
| కమ్యూనిటీలను భాగస్వామ్యం చేయడాన్ని ప్రోత్సహించడం. | సమాజ వనరులను గుర్తించి మరియు వివిధ వర్గాలకు సంబంధించిన వనరులను ఉపయోగించుటకు గల వ్యూహాలను మరియు కమ్యూనిటీ సభ్యులతో చర్చించి వారిని పాల్గొనేటట్లు చేయడం. |
| కమ్యూనిటీ సభ్యులతో భాగస్వామ్యం అయ్యేట్లు పనిచేయడం | విద్యార్థి సమూహాలతో చర్చించడం, ఉపాధ్యాయులను అర్థంచేసుకోవడానికి, సమస్య గుర్తించడం మరియు తద్వారా పరిష్కరించడానికి ఒక వ్యూహాన్ని ఈ కమ్యూనిటీతో భాగస్వామ్యం కావడం ద్వారా విజయానికి కారణం అవుతుంది. |

నోట్స్

| | |
|---|---|
| వివిధరకాలైన వ్యూహాలను మరియు పద్ధతులను అభివృద్ధి చేయటానికి సృజనాత్మక చర్యాత్మక కమ్యూనిటీలను గుర్తించి మరియు ప్రోత్సహించడం. బాహ్య వనరులతో లింక్ కమ్యూనిటీలను అసిస్ట్ చేయడం. | అత్యుత్తమ అధ్యయన బడ్డీల అభ్యసన వ్యవస్థ, సహాయ సీనియర్ మరియు తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇచ్చారు. విద్యార్థులకు అకడమిక్ మద్దతు అందించడానికి, సాధారణ పాఠశాల వ్యవస్థలో ఉపాధ్యాయురాలిగా, ఆ ప్రయత్నం చేసిన తల్లిదండ్రులు పాఠశాల వెలుపల ఉన్న విద్యార్థులతో కనెక్ట్ అయ్యారు.(పొరుగువారి పిల్లలకు సహాయం చేసే సమర్ధ తల్లిదండ్రుల వ్యవస్థ) ఇది నిజానికి చాలా స్వల్పమైనది, బాహ్యలింకేజికి సాధ్యమగును. మీరు తర్వాతి చాప్టర్‌లో లింక్ అయిన నిజమైన కేస్‌స్టడీస్‌ను గుర్తించే అవకాశం కలుగుతుంది. |
| కమ్యూనిటీలతో లేదా వారితో ఎవరైతే భాగస్వామ్యంగా ఉండి పనిచేస్తారో వారితో సరిపడ సమయాన్ని కేటాయించడం | ఒక ఉపాధ్యాయుడిగా అనేక బాధ్యతలు పాఠశాల వ్యవస్థలో ఉంటాయి. సమయం అనేది ఒక స్వల్పమైన వనరుగా ఇవ్వబడింది. మన ఉపాధ్యాయులు పాఠశాల నిర్వాహకులతో సరిగా సర్దుకుపోవడానికి పై సందర్భం ద్వారా అర్థం చేసుకోవాలి. ఒక కమ్యూనిటీ మొబిలైజర్ యొక్క ప్రథమ కర్తవ్యం ఏదనగా సాధ్యమైన ఎక్కువ సమయం గడపడం. |
| Stakeholders అందరినీ భాగస్వామ్యం అయ్యేట్లు చేయడం | ఒక సమష్టి లక్ష్యం కోసం కమ్యూనిటీ భాగస్వామ్యం అనేది అతి ముఖ్యమైనది. పైన ఉదహరించినట్లుగా భాగస్వాములు అందరు (విద్యార్థులు, ఉపాధ్యాయులు (సహచరులు & సీనియర్లు) సుపీరియర్లు మరియు తల్లిదండ్రులు) అందరు కూడా వనరులుగా గుర్తించబడి వ్యవస్థలో భాగంగా ఉంచబడినారు. |

**గమనిక :-** The Scenario 2 : సంబంధిత ఉపాధ్యాయులు మరియు పనుల చర్య కమ్యూనిటీ సమీకరణలో పాలుపంచుకున్నది ఒక పరిమితమైనది కానీ సందర్భోచితంగా పరిష్కరించబడింది. ఇచ్చిన ఈ యూనిట్ యొక్క ఇతర విభాగాలలో తరువాత వాస్తవిక కేస్ స్టడీస్ ఇవ్వబడింది. అక్కడ విస్తృత దృక్పథంలో అర్థం చేసుకునే అవకాశం మీకు ఉంది. మీరు ఇప్పుడు వివిధ కమ్యూనిటీ సమీకరణ పనులు గురించి చదివిన సందర్భంలో పైన ఇచ్చిన దృష్టాంతంలో ఆలోచించి, అనుసరించే ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

నోట్స్

**మీ ప్రోగ్రెస్ 1 తనిఖీ చేయండి :**

1. పైన వివరించినట్లుగా, మీ పాఠశాలలో అటువంటి పద్ధతిని ఉపయోగించినప్పుడు మీ అభిప్రాయంలో పిల్లల ఫలితాలు ఎలా ఉండబోతున్నాయి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

2. ఒకవేళ ఉపాధ్యాయుడు అలాంటివి చేయకపోతే ఏమి జరుగుతుందని మీరు అనుకుంటున్నారు

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

3. ఒక్కొక్క విద్యార్థిని వ్యక్తిగతంగా ఫలితాల మెరుగుదలకు ఇతర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా ఇతర విద్యార్థులతో సంబంధం లేకుండా, ఒక ఉపాధ్యాయుడిగా జ్ఞానవంతులుగా ప్రయత్నించడం సాధ్యమేనని మీరు అనుకుంటున్నారా?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

## 9.2.4 కమ్యూనిటీ మొబిలైజర్ పాత్ర మరియు నైపుణ్యాలు

పైన పేర్కొన్న విభాగాలలో మేము సమాజ సమీకరణ ప్రక్రియను అర్థం చేసుకున్నాము మరియు కార్యక్రమంలో పాల్గొన్న పనులు మమ్మల్ని ఇప్పుడు పరిచయం చేసుకోనివ్వండి. కమ్యూనిటీ సమన్వయకర్త ఆమె / అతని పాత్ర మరియు నైపుణ్యాలు. సమన్వయ కర్త ఒక వ్యక్తి, అంటే విషయాలు తెలుపుతుంది. ఆమె / అతను ఒక ఉత్ప్రేరకం. ఇది సంఘానికి ప్రాముఖ్యమైన ఉమ్మడి లక్ష్యాన్ని సాధించడానికి వాతావరణాన్ని సృష్టించడం ద్వారా

- ప్రజలను ఒక దగ్గరిగి తీసుకురావడం
- నమ్మకాన్ని నిర్మించడం
- భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం
- చర్చ మరియు నిర్ణయాన్ని తీసుకోవడాన్ని కల్పించడం
- విషయాలు సున్నితంగా జరగడానికి సహాయం చేయడం

- కమ్యూనిటీ మొబిలైజేషన్ ప్రక్రియను కల్పించడం

ఒక కమ్యూనిటీ సమన్వయకర్త ఎలాంటి వైఖరులు, నైపుణ్యాలు, జ్ఞానాన్ని కలిగి ఉండాలో పటం 1 సారాంశీకరిస్తుంది. కమ్యూనిటీ సమన్వయకర్త అనగా సంఘాన్ని పాల్గొనడాన్ని పెంచే ఒక వ్యక్తి.

| | |
|---|---|
| వైఖరులు | - పరిస్థితిని పరీక్షించడానికి సిద్ధంగా ఉండడం<br>- సమాజంలోని సభ్యులందరి పట్ల గౌరవ భావం కలిగి ఉండడం<br>- సంప్రదింపు వ్యూహాలతో సిద్ధంగా ఉండడం<br>- సమాజంలోని తేడాలను అవగాహన పర్చుకోవడం |
| నైపుణ్యాలు | - మంచి భావప్రసరణ నైపుణ్యాలు, ప్రత్యేకించి శ్రద్ధగా వినే నైపుణ్యం<br>- సమాజం సొంత విశ్లేషణతో సమస్యలను పరిష్కరించే మంచి సులభతర నైపుణ్యాలు<br>- నిర్ణయం తీసుకోవడంలో, ప్రణాళికలో సమాజం యొక్క ప్రతీ సభ్యుని ప్రాతినిధ్యంను పెంచే సామర్థ్యం. |
| జ్ఞానము | - సమాజ సమన్వయ ప్రక్రియ, దాని సూత్రావగాహనలో ఉన్నత జ్ఞానం<br>- సమాజ నీతి, సున్నితత్వముల పట్ల అవగాహన |

అందువలన కమ్యూనిటీ మొబిలైజర్ అనే వ్యక్తి కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేవాడు. ఒక సమష్టి లక్ష్యం కోసం వనరులను మొబిలైజ్ చేయగలడు. ఇప్పుడు మనం ఒక కమ్యూనిటీ మొబిలైజర్ ఏమి చేయగలడు మరియు అతని లక్షణాలు ఏమిటో గుర్తించాము. అలాగే ఇప్పుడు కమ్యూనికేషన్ ప్రక్రియ మరియు మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు క్రింది పట్టిక-1లో ఇవ్వబడినది.

**Box 1 :** భావప్రసార నైపుణ్యాలు కమ్యూనిటీ మొబిలైజర్‌కు క్లిష్టమైనవి (లేక) సమాజ సమన్వయకర్తకు క్లిష్టమైన నైపుణ్యాలు.

### కమ్యూనికేషన్ అనగా ఏమిటి?

- ఆలోచనలు, వాస్తవాలు, అభిప్రాయాలు, సమాచారం మరియు అవగాహనలను పంచుకోవడం, మొ॥ కమ్యూనికేషన్‌ను సూచిస్తుంది.
- సందేశము పంపేవారు ఏ ఉద్దేశపూర్వకంగా పంపుతారో, స్వీకర్తలు కూడా అదే ఉద్దేశ్యంతో అవగాహన చేసుకుంటే, అది ప్రభావవంతమైన కమ్యూనికేషన్ అవుతుంది.

### కమ్యూనికేషన్ ప్రక్రియ

- సందేశం పంపినవారు సరిగ్గా తెలియజేసినపుడు మాత్రమే రిసీవర్ గ్రహించగలరు. అప్పుడు మాత్రమే కమ్యూనికేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. రిసీవర్ ఫీడ్‌బ్యాక్‌తో తిరిగి అందించేవాడు.

నోట్స్

**కమ్యూనికేషన్ ప్రక్రియ క్రింది భాగాలు కలిగి ఉంటుంది :**

పంపేవారు, స్వీకర్త, సందేశం, చానల్, మాధ్యమం, అభిప్రాయం మరియు శబ్దం.

(ఎ) కమ్యూనికేషన్ ప్రక్రియ పంపేవారితో మొదలవుతుంది. పంపేవారు స్వీకర్తకు శుభాకాంక్షలు పంపడానికి ఉద్దేశించినారు. సందేశాన్ని పంపడానికి ముందు సందేశాన్ని పంపేవారు, స్వీకరించేవారి ప్రతిస్పందన ప్రకారం ఊహించుకొంటారు.

(బి) స్వీకర్త అనేవాడు కమ్యూనికేషన్ ఉద్దేశించిన వ్యక్తి లేదా సమూహం.

(సి) చానల్ అనేది సందేశాన్ని తెలియజేయడానికి ఉపయోగపడుతుంది.

(డి) ఫీడ్‌బ్యాక్ / అభిప్రాయం అనేది సందేశాన్ని స్వీకరించడానికి రిసీవర్ యొక్క ప్రతిస్పందన అభిప్రాయం.

(ఇ) శబ్దం అనేది క్లిష్టత లేదా నాణ్యతను తగ్గిస్తుంది లేదా అంతరాయాన్ని కలిగించే ఏదైనా అవరోధం. సందేశం పంపబడుతోంది. శబ్దం భౌతికంగా ఉంటుంది (ఉదా : శబ్దం నిర్మాణ పని నుంచి వస్తాయి). మానసిక (వినేవారి మనస్సు పరధ్యానంలో ఉన్నప్పుడు జరుగుతుంది మరియు అతను స్పీకర్ చెప్పినదానిపై వ్రాసిన దానిమీద దృష్టి పెట్టలేదు. శారీరకమైన (స్పీకర్ లేదా వినేవారికి ఇది శాయశక్తులా ఒక భౌతికంగా కష్టంగా ఉన్నపుడు జరుగుతుంది). సంభాషణ జరగలేదు ఉదా: రిసీవర్ ఒక వినికిడి సమస్య కలిగి ఉండవచ్చు). లేదా సెమాంటిక్ (స్పీకర్ రిసీవర్ చేయలేని పదాలను ఉపయోగించినపుడు జరుగుతుందని అర్థం).

**సంభాషణలో వినడం యొక్క ప్రాముఖ్యత :**

- సక్రమంగా వినడం అంటే స్పీకర్ యొక్క అవగాహన, ఆలోచనలు, భావాలు మరియు అవసరాలు అర్థం చేసుకోవడం.
- మన జీవితాలలో అభ్యసనలో వినడం శ్రవణనైపుణ్యాలపై ఆధారపడి ఉంటుంది.
- వినడం ఒకరి ఆలోచనలు మరియు వాటిని అర్థం చేసుకోవడానికి సహాయపడును.
- కొన్నిసార్లు ఒక వ్యక్తికి కేవలం వినబడాలి మరియు వారిముందే అంగీకరింపడాలి. ప్రత్యామ్నాయ ఆలోచన / సూచనలు పరిగణలోకి తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలి.

మునుపటి విభాగాలలో మీరు ఒక కమ్యూనిటీ / సమాజం యొక్క కీలక లక్షణాలు తెలుసుకున్నారు. మీరు ఈ లక్షణాల పరంగా నేర్చుకున్న వాటి ఆధారంగా మీరు ఈ లక్షణాలు కొన్ని గుర్తించడానికి “మా గురువు” దృష్టాంతంలో 2 ఒక ఆందోళన గురువు. ఇప్పుడు మీరు ఎనేబుల్ చేయాలని భావించే లక్షణాలను జాబితా చేయండి.

**మీలో సమీకరణలు తీసుకురావాలని.**

**దృష్టాంతం 2 లో గురువులో ఉన్న లక్షణాలు :**

- ............................................................................................
- ............................................................................................
- ............................................................................................
- ............................................................................................
- ............................................................................................
- ............................................................................................
- ............................................................................................
- ............................................................................................

**మీరు / మీలో కలిగివున్న లక్షణాలు మిమ్మల్ని మొబిలైజర్‌గా మార్చగలవు.**

- ............................................................................................
- ............................................................................................
- ............................................................................................
- ............................................................................................
- ............................................................................................
- ............................................................................................
- ............................................................................................

## 9.3 కేస్ స్టడీలు : కమ్యూనిటీ మొబిలైజేషన్‌లో ప్రాథమిక విద్యా పథకాల తోడ్పాటు

ఈ యూనిట్‌లలో ఇప్పటివరకు మనం కమ్యూనిటీకి సంబంధించిన భావనలను అర్థం చేసుకున్నాము. ప్రధానంగా పాఠశాల యొక్క అంతర్భాగంలో లేదా నేరుగా ఉన్న తరగతి ఉపాధ్యాయుడితో సమీకృతమవుతుంది. విద్యావ్యవస్థపై సానుకూల ప్రభావం చూపిన కొన్ని విజయవంతమైన సమాజ సమీకరణ కార్యక్రమాలు ఇప్పుడు కొన్ని అధ్యయనం చేద్దాం.

నోట్స్

### 9.3.1 సమాజ భాగస్వామ్యం మరియు సర్వశిక్షణా అభియాన్‌లోని మొబిలైజేషన్

సర్వశిక్షా అభియాన్ అనేది ప్రభుత్వ జాతీయ కార్యక్రమం. భారతదేశంలోని 6 నుంచి 14 ఏళ్ళ వయస్సులోని అందరు పిల్లలకు ఉపయోగకరమైన సంబంధిత ప్రాథమిక విద్య అందించడానికి క్రమబద్ధమైన సమీకరణకు అత్యత ప్రాముఖ్యత నిచ్చింది. కమ్యూనిటీ మరియు వికేంద్రీకృత నిర్ణయం యొక్క సమర్ధవంతమైన వ్యవస్థను సృష్టించడం. రాజ్యాంగంలోని (73వ మరియు 74వ సవరణ) చట్టం 1992, జాతీయ విద్యా పథకం (NPE), మరియు ఎడ్యుకేషన్ డిపార్టలైజ్డ్ మేనేజ్‌మెంట్ కమిటీ సిఫార్సుల దృష్ట్యా గ్రామ విద్యాకమిటీల క్రింద, జిల్లా ప్రాథమిక విద్యాకమిటీలు పథకాలను బలోపేతం చేయడానికి పునరుద్ధరించబడ్డాయి. కమ్యూనిటీ ఆధారిత సంస్థల ద్వారా ప్రోగ్రామ్ ప్రవాహానికి నిధులుగా SSA క్రింద అన్ని పాఠశాల సంబంధిత వ్యయాలకు, ఇది 50% కంటే ఎక్కువగా నిధులను కలిగి ఉంటుంది.

SSA కమ్యూనిటీ స్థాయి నిర్మాణాలలో దాదాపు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలసీలు ఉన్నాయి. నామకరణం అయితే ఈ కమ్యూనిటీ స్థాయి నిర్మాణాలు రాష్ట్రాల నుండి మారుతూ ఉంటాయి. పరిమాణం, పదవీకాలం మరియు దాని నమూనాలతో సహా రాష్ట్ర, కమ్యూనిటీ ఆధారిత పర్యావేక్షణ నమోదు, నిలుపుదల, బాలికల విద్య మరియు ఇతర వంటి నిర్దిష్ట అంశాలలో అనుకూల సమూహాలు, వివిధ నిధుల వినియోగం మరియు నిర్మాణం ముఖ్యమైనది మరియు కార్యక్రమం లక్ష్యాలను సాధించడానికి నిర్ధారించడానికి సహాయపడుతుంది. ఈ సంఘం మైక్రోప్లానింగ్‌లో, ముఖ్యంగా అభివృద్ధిలో, స్థాయినిర్మాణాలు కీలకపాత్ర పోషిస్తాయి.

గ్రామ / వార్డు విద్యా ప్రణాళిక మరియు పాఠశాల అభివృద్ధి పథకాలు : SSA క్రింద వార్షిక పని ప్రణాళిక మరియు బడ్జెట్ భాగస్వామ్య ప్రణాళిక ప్రక్రియదే తయారుచేయబడుతుంది. ఈ కమ్యూనిటీల ద్వారా మరియు వారు స్థానిక అవసరాలు మరియు ప్రత్యేకతను పరిగణలోకి తీసుకుంటారు. SSA క్రింద వివిధ కమ్యూనిటీ సమీకరణ కార్యక్రమాలు చేపట్టబడ్డాయి.

SSA క్రింద వివిధ రాష్ట్రాలలో వివిధ కమ్యూనిటీ సమీకరణ కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. వీటిలో కొన్ని క్రింద ఇవ్వబడ్డాయి.

- **తల్లి సమ్మేళన్ :** మీనావీక్ మరియు అంతర్జాతీయ మహిళాదినోత్సవం పాఠశాలలో క్లస్టర్ బ్లాక్, జిల్లా మరియు రాష్ట్రస్థాయి బాలికల ప్రచారం కోసం – హిమాచల్‌ప్రదేశ్
- **హాత్ బజార్ :** గుజరాత్‌లోని మహిళల మరియు గిరిజన ప్రాంతాల్లోని పిల్లల ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కోసం ప్రచారం.
- **అక్షరాస్యత ప్రచారం :** గుజరాత్‌లోని తల్లుల అక్షరాస్యతకోసం
- **జాతి మహాసభ – గిరిజన పాకెట్స్** ప్రత్యేక నమోదు కార్యక్రమం – ఒరిస్సా
- **నమోదు కార్యక్రమం:** పాఠశాల బాలల నుండి నమోదు చేయబడిన డ్రివ్ – పశ్చిమబెంగాల్

- **ముఖ్యమంత్రి శిక్షా సంబల్ మహాఅభియాన్** : ప్రచారం మెరుగుపర్చడానికి విద్యావ్యవస్థ యొక్క విద్యా విషయక మరియు అవస్థాపన స్థితి – రాజస్థాన్.
- **బాలమేలాస్:** హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాంచల్, రాజస్థాన్, బీహార్, జార్ఖండ్, అస్సాం, ఢిల్లీ.
- **మా బేటీ మేలా:** ఉత్తరాంచల్, మధ్యప్రదేశ్, గుజరాత్
- **పప్పెట్ ప్రదర్శనలు:** కేరళ, పశ్చిమబెంగాల్
- **కళాజాతస్:** ఉత్తరాంచల్, రాజస్థాన్, బీహార్, మణిపూర్
- **వీధి నాటకాలు:** కేరళ, బీహార్, పశ్చిమబెంగాల్, ఢిల్లీ
- **స్కూల్‌ఛలో అభియాన్:** ఉత్తరాంచల్
- మేలాస్
- SSA హర్యానా యొక్క అవగాహన
- ప్రవేశ్ ఉత్సవ్ మేళా – మధ్యప్రదేశ్
- హాళీమేళా – గుజరాత్
- స్కూల్ మేలాస్ – కేరళ

**కృత్యము – 1**

మీకు తెలిసిన ఇతర SSA కమ్యూనిటీ సమీకరణ కార్యక్రమాలు ఉన్నాయా? మీ రాష్ట్రం లేదా ఇతర ఏ రాష్ట్రంలో? అవును వాటిని ఇక్కడ చేర్చుకోండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

### 9.3.2 సంఘం సమీకరణ – PRATHAM యొక్క ఒక కీలక వ్యూహం

ప్రధమ్ అనేది భారతదేశంలోని పాఠశాలలో ప్రతిబిడ్డ బాగా నేర్చుకోవడం అనే నినాదంతో, నిరుపేదలకు నాణ్యమైన విద్య అందించడానికి పనిచేస్తున్న ప్రభుత్వేతర సంస్థ. పిల్లలకు ముంబై నగరంలోని మురికివాడలలోని పిల్లలకు విద్యను అందించడానికి 1994లో స్థాపించబడింది. అప్పటి నుండి ఈ సంస్థ పరిధి మరియు భౌగోళిక విస్తీర్ణం రెండింటిలోను పెరిగి 34 మిలియన్ల పిల్లల కంటే

నోట్స్

ఎక్కువగా చేరింది. వినూత్న సమీకరణ ద్వారా కమ్యూనిటీ భాగస్వామ్యం ఈ విస్తారమైన కమ్యూనిటీ Outreach వంటి సాంకేతిక ప్రక్రియలు ప్రధానంగా ఉన్నాయి. ఈ సంస్థ ముంబై మురికివాడలలో ప్రీస్కూల్ కార్యక్రమాల నుండి ప్రారంభమైంది. స్థలం లేకపోవడం పరిమిత వనరులు వంటి సవాళ్ళు అవకాశాలుగా మార్చబడ్డాయి. స్థలాలను అందించడానికి కమ్యూనిటీలను అడగడం ద్వారా కమ్యూనిటీ ప్రమేయం కోసం ప్రీస్కూల్ నుండి ఈ సంస్థలో పాఠశాల రిమెడియల్ లెర్నింగ్ ప్రోగ్రాములు అభివృద్ధి పరచింది. ప్రధాన వీధి బయట స్కూల్ పాఠశాల బ్రిడ్జి కార్యక్రమాలు మరియు సాధారణమైనవిగా చిన్న వయసులో చదవడాన్ని ఎలా నేర్చుకోవాలో పిల్లలకు నేర్పించే పద్ధతి. ఇది పరీక్షాత్మక సాధనం. ఇది చదవడానికి నేర్చుకోవడం. దేశవ్యాప్తంగా స్ఫూర్తినిచ్చింది. వార్షికస్థాయి విద్యాలయ నివేదిక కోసం సర్వే స్వయంగా ఒక ఆవిష్కరణగా పేరొందింది.

2005 సం॥ నుండి ప్రతి సంవత్సరం 16,000 గ్రామాలు, 3,20,000 కుటుంబాలు, 7,00,000 మంది పిల్లలు, దేశంలోని చాలా ప్రాంతాలలో పెద్దసంఖ్యలో వాలంటీర్లు మాసామర్థ్యాన్ని సాధించగలిగారని ఒక అంచనా. ప్రథమ్ యొక్క ప్రచారం భారతదేశంలో చదువుకోవటంలో సమస్యలేనట్లయితే దేశవ్యాప్తంగా 3,50,000 గ్రామాలకు ఏమి జరుగుతుందో తెలుపుకోండి. కీలక సమాజ సమీకరణ కార్యకలాపాలు ప్రథమ్ దాని వివిధ రంగాల్లో చేపట్టింది.

ప్రాజెక్టులు క్రింద ఇవ్వబడ్డాయి.

- మ్యాపింగ్ : ఇది నివాసితులకు సంరక్షణతో కూడిన కార్యక్రమం ప్రదేశం యొక్క సందర్శనను కలిగి ఉంటుంది. ప్రాంతం, కమ్యూనిటి ప్రొఫైల్ మరియు అందుబాటులో సౌకర్యాలు ఇతర వివరాల గురించి తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది.
- ప్రథమ్‌తో సమావేశాలు, ప్రముఖ సభ్యులు, VEC / SMC సభ్యులు స్పష్టం చేయడానికి కార్యక్రమ లక్ష్యం.
- చిన్న సమూహాలు / పెద్ద సమూహాల సమావేశం : ఈ సమావేశాల యొక్క ప్రధానలక్ష్యం సంఘములో కమ్యూనిటీ మరియు సెన్సిటైజేషన్ ప్రథమ్ కార్యక్రమ పరిచయం. ప్రాథమిక విద్య మరియు పిల్లలను నేర్చుకోవడం. ఇది సాధారణంగా క్రింది కార్యకలాపాలలో కొన్ని ఉన్నాయి.

  (ఎ) పూర్వ ।టోలా। మొహల్లాలో పిల్లలను అప్పటికప్పుడు పరీక్షించడం. ఈ కార్యకలాపాలు ఆకర్షిస్తాయి. కొంతవరకు చిన్న సమూహాల సమావేశానికి ఇది ఒక పునాది.

  (బి) స్పాట్ టెస్టింగ్‌లో క్రోడీకరించిన డేటాను పంచుకోవడం, సంభాషణను మొదలుపెట్టడం.

  (సి) చిన్న సమూహం సమావేశంలో పిల్లలతో ప్రథమ్ యొక్క కార్యకలాపాలు ప్రదర్శించడం.
- పాఠశాలలోని కృత్యాలు – సరియైన విధంగా "ప్రథమ్"ను ప్రధానోపాధ్యాయునికి వివరించి, వివిధ పాఠశాలలతో సంబంధాన్ని ఏర్పరచుకొని మరియు వివిధ రకాల పరికరాలు, వనరులతో ఈ కార్యక్రమంలో ప్రదర్శన చేయడం జరిగింది.

**కృత్యము – 2**

ప్రాథమిక విద్య యొక్క అభివృద్ధి కోసం పాటుబడే స్వచ్ఛంద సేవాసంస్థలు మీ ప్రాంతంలో ఏమైనా ఉన్నాయని మీకు తెలుసా? ఒకవేళ మీ సమాజంలోని మీ ప్రాంతంలో లేదా మీ పాఠశాలకు దగ్గరలోని అటువంటి కార్యక్రమాలు ఏమైనా ఉంటే అడిగి తెలుసుకోండి. స్వచ్ఛంద సేవాసంస్థల ద్వారా సమాజ సమీకరణ చేసే వివిధ కార్యక్రమాలను నమోదు చేయండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 9.4 ఉపాధ్యాయుల మరియు సమాజ సమీకరణ

ఇప్పుడు మీరు సమాజ సమీకరణ యొక్క ప్రక్రియ గురించి తెలుసుకున్నారు. ఈ ప్రక్రియలో దాని యొక్క ఆవశ్యకతను మరియు అంతర్లీనమైన కార్యకలాపాలను తెలుసుకున్నారు. ఈ యూనిట్‌లోని ముందుగా దృష్టాంతం 2లో చర్చించిన విధంగా ఉపాధ్యాయుని ప్రకారం పాఠశాల వ్యవస్థలో సమాజ సమీకరణ గురించి తెలుసుకున్నారు. మీరు ఒక ఉపాధ్యాయునిగా మీరు నివాసం ఉన్న ప్రాంతంలో వివిధ సమాజ సభ్యులతో సంబంధం కలిగి ఉన్నారా?

వివిధ సంఘాల జాబితాను రూపొందించండి

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

మీరు గుర్తించి సంఘాలలో ఒక సాధారణ అవసరాన్ని సూచించగలరా? గుర్తించబడిన అవసరాలను తీర్చుకోవడానికి (ఇంతకుముందు) దృష్టాంతం 2లో ఉపాధ్యాయుని ప్రకారం సమాజ (సంఘాల) సమీకరణ ఉన్న అవకాశాలను, దారులను సూచించడానికి ప్రయత్నించండి.

..........................................................................................................

నోట్స్

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 9.5 సారాంశం

- ఎక్కడైతే సమాజంలోని ప్రజలు వారికోసం వివిధ ప్రణాళికలను తయారుచేసుకొని అమలు చేస్తారో దానినే "సమాజ సమీకరణ" అని అంటారు. వారు వారి సమాజం మరియు వారి జీవితాలను పరివర్తన చేసేవిధంగా బాధ్యత వహిస్తారు.
- సమాజంలోని వ్యక్తులు, గ్రూపులు, సంఘాలు లేదా సంస్థలు వారి స్వంతంగా కానీ ఇతరులచే గాని ప్రభావితమై వివిధ అంశాలను పరిస్థితులను అంచనావేసి ప్రణాళికలు తయారుచేసి వారి అభివృద్ధి కొరకు నిరంతర ప్రాతిపదికన వివిధ కార్యక్రమాలను చేపట్టడాన్నే సమాజ సమీకరణ అంటారు.
- పాఠశాలలో వివిధ కార్యక్రమాల విజయం కోసం, అదేవిధంగా వివిధ కార్యక్రమాలలో సామర్థ్యం పెంచుకోవడానికి, ప్రభావితం చేయడానికి సమాజ సమీకరణ చాలా ముఖ్యమైనది; ప్రతిస్పందనకు అదనపు వనరులను అందించడం;
- హానికర విషయాలను చేరుకోవడం (గుర్తించడం); విద్యను ప్రభావితం చేసే అంతర్లీన సమస్యలను పరిష్కరించడం: లింగ అసమానతలు, అవగాహన లేమిని తగ్గించి సమాజ యాజమాన్యం మరియు సుస్థిరతను పెంపొందించడం.
- సమాజ సమీకరణ ప్రక్రియలో వివిధ రకాల కృత్యాలు ఉన్నాయి. ఇందులో కృత్యాలక్రమం అనేది చాలా ముఖ్యమైనది.
- సమాజ సమన్వయకర్త సమాజ భాగస్వామ్యాన్ని పెంచే వ్యక్తి, అదేవిధంగా సమీకరించబడిన వనరులు అన్నీకూడా సాధారణ లక్ష్యాన్ని సాధించడానికి నిర్దేశించబడినవి.
- బలమైన సమాజ సమన్వయకర్త ఒక నిర్దిష్ట, నైపుణ్యం కలిగి ఉండాలి. ప్రభావవంతమైన సమాచార నైపుణ్యాలు కలిగి ఉండడమనేది ఈ విషయంలో చాలా ముఖ్యమైనది.
- ఒక ఉపాధ్యాయుడు సమర్థవంతమైన సమాజ సమన్వయకర్తగా విద్యార్థుల అభ్యసనం, సాధనను మెరుగుపరచడానికి అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి.

నోట్స్

## 9.6 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

మీకు అప్పగించిన పనికోసం మీరు అనుభవం కలిగిన ఉపాధ్యాయ, సహచరులు, మరియు ప్రధానోపాధ్యాయుల వద్దకు సమాచారం కోసం వెళ్ళవచ్చు అదేవిధంగా సమాచారం కోసం అంతర్జాలంలో కూడా వెతకవచ్చును.

## 9.7 సంప్రదింపు గ్రంథాలు


- Hand book for literacy and non-formal education facilitators in Africa. Module 1: Community Sentization and Mobilization for Development UNLDLIFE Publication. Available at: http://unesdoc.unesco.org.images/0014/001446/144656e.pdf; Accessed on 1st October 2011
- Pratham Diploma Course in Community Leadership for Education. Module on Community mobilization (2011) (course of Pratham Community college).
- ASER centre certificate programme for Survey and Research Coordinators: Study material developed for Course domain - Basic Communications (2011).
- Overview on Community Mobilization under Sarva Shiksha Abhiyan. http://ssa.nic.in Accessed on 8th October 2011.
- Getting children back to school. Case studies in Primary Education (2003).

  Editor - Vimala Ramachandran. Sage Publications India Pvt Ltd.


## 9.8 అభ్యసన కృత్యాలు

1. 9.4.1 విభాగంలో SSA క్రింద పేర్కొన్న విధంగా కనీసం ఒక సమాజ సమీకరణ కార్యక్రమాన్ని ఎంచుకోండి మరియు అదే వివరణను మీ సొంత పదాల్లో (కనీసం 500 పదాలు) రాయండి.

*******